ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.22.08.2025 సమయం 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. యాదాద్రి విద్యుత్ కేంద్రం 4 వేల మెగావాట్ల యూనిట్లను ప్రభుత్వం వచ్చే జనవరిలో జాతికి అంకితం చేయనుంది.

2. రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల కొరత ను పరిష్కరించదానికి బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలనీ కేంద్ర బొగ్గుశాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు..

3. కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ నివేదికకు సంబంధించి 3 వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

4. ఈ రోజు పనుల జాతరలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో లక్ష పనులు చేపట్టే కార్యక్రమంలో మంత్రులు, శాసనసభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

APPOINTMENT LETTERS:

నల్గొండ జిల్లా దామర చర్ల వద్ద యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి భూమిలిచ్చిన కుటుంబాల్లోని 500 మందికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈరోజు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. హైదరాబాద్ ప్రజాభవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన అభ్యర్థులకు జూనియర్ అసిస్టెంట్, ప్లాంట్ అసిస్టెంట్స్, ఆఫీస్ సబార్డినేట్, హౌస్ కీపర్స్ ఉద్యోగాలకు సంబంధించి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యాదాద్రి విద్యుత్ కేంద్రం 4వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో పనులు పూర్తి చేసుకుని.. వచ్చే సంవత్సరం జనవరి 15 నాటికి ప్రారంభమవుతుందని తెలిపారు.

BYTE: భట్టి విక్రమార్క

విద్యుత్ కేంద్రం వద్దే భూ నిర్వాసితులకు విద్యా, వైద్య సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 159 మంది జెన్ కో ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామక పత్రాలు అందజేయనున్నట్లు ప్రకటించారు.

MSL

KISHAN- FERTILISERS

కేంద్ర ప్రభుత్వం సుమారు 80 వేల కోట్ల రూపాయలు ఎరువులపై సబ్సిడీ ఇస్తున్నా ఎరువుల కొరత సమస్యను రాష్ట్రప్రభుత్వం సృష్టిస్తోందని కేంద్ర బొగ్గు,

గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈ ఎరువులు నల్లబజారుకు తరలకుండా కేంద్రం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కొవిడ్ టైంలో కూడా ఎరువుల కొరత ఏమాత్రం లేదని గుర్తుచేశారు. ఎరువులు బ్లాక్ మార్కెటింగ్ కు తరలకుండా నిరోధించే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు.

BYTE:

సమస్యను అధిగమించేందుకు కేంద్రం నిరంతరం కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్ర అభివృద్ధి విస్మరించి స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. జీహెచ్ఎంసీ పరిధిలో వీధి దీపాలు సైతం సరిగా పనిచేయడం లేదని అన్నారు.

MSM

BRS UREA:

యూరియ కొరతకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారకరామారావు ఆరోపించారు. ప్రభుత్వానికి దూరదృష్టి లేకపోవడం వల్లనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎరువులు సకాలంలో అందజేయడానికి తీసుకున్న చర్యలను ఆయన సామాజిక మాధ్యమంలో వివరించారు.

MSL

BJP ARREST:

సేవ్ హైదరాబాద్ నినాదంతో సచివాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలను ఈరోజు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆందోళన కారులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో మురుగు కాల్వలు, తాగునీరు, రహదారుల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీజేపీ రాష్ట్ర శాఖ ఈ ఆందోళనలు చేపట్టింది. అంతకముందు బీజేపీ నాయకులను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు.

DESK

HEALTH:

1623 ప్రత్యేక వైద్య నిపుణుల పోస్టుల భర్తీకి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిలో 7 పోస్టులు ఆర్టీసీ ఆస్పత్రిలో, మిగతా 1616 పోస్టులు తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఆస్పత్రుల్లో భర్తీ చేస్తారు. ఈ నియామకాలు పూర్తయ్యాక.. వైద్య నిపుణులు గ్రామీణ ప్రాంతాల్లోని సామాజిక ఆరోగ్య కేంద్రాలకు, జిల్లా, ఏరియా ఆస్పత్రులకు సేవలు అందిస్తారని అధికారులు తెలిపారు.

DESK

DEEKSHA:

పోడు రైతుల శ్రేయస్సు దృష్ట్యా జీవో నెంబర్ 49ని రద్దు చేయాలని కోరుతూ 5 రోజులుగా చేస్తున్న దీక్షను సిర్పూర్ శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు ఈరోజు విరమించారు. బీజేపీ శాసనసభా పక్ష నాయకుడు మహేశ్వర్ రెడ్డి ఆయన చేత నిమ్మరసం తాగించి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. పోడు రైతులకు న్యాయం చేయాలని కోరుతూ త్వరలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపట్టేందుకు కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. అసిఫాబాద్ లో బీజేపీ శ్రేణులు ఇచ్చిన పిలుపునునుసరించి.. ప్రైవేటు విద్యాసంస్థలు మూసివేశారు.

PTC

HIGH COURT:

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై కమిషన్ ఇచ్చిన నివేదికపై మూడు వారాల్లోగా సవివరంగా కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈరోజు ఆదేశించింది. ఇందుకు సంబంధించి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. బీఆర్ఎస్ కు చెందిన మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి టి.హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్ లను న్యాయస్థానం విచారించింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని వారు హైకోర్టును కోరారు.  ప్రజలందరికీ

అందుబాటులో ఉండేలా పొందుపరిచిన నివేదికను తొలగించాలని కూడా న్యాయస్థానం ఆదేశించింది. కేసు విచారణను 4 వారాలకు వాయిదా వేసింది.

MSL

FLOOD:

కృష్ణా-గోదావరి నదుల్లోకి ఎగువ నుంచి వచ్చే ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో.. వరద పరిస్థితి మెరుగుపడింది. అయినప్పటికీ అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 45.3 అడుగులకు తగ్గింది. ఒకటో నంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగిస్తూనే.. 10 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు 62 గేట్లను ఎత్తి 57 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఇలా ఉండగా.. కృష్ణా నదిపై జూరాల శ్రీశైలం ప్రాజెక్టులోకి వరద ప్రవాహం కూడా తగ్గింది.

DESK

PANULA JATARA:

పనుల జాతర రెండో విడత కింద గ్రామీణ ప్రాంతాల్లో 2,198 కోట్ల రూపాయలతో సుమారు లక్ష పనులు చేపట్టారు. పంచాయతీ రాజ్ – గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు జాతీయ గ్రామీణా ఉపాధి పథకం కింద ఈ పనులు చేపడుతారు. రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో

మంత్రులు, శాసనసభ్యులు, ఇతర అధికారులు ఈ రోజు పూర్తైన పనులను ప్రారంభించడంతో పాటు కొత్త పనులకు శంకుస్థాపన చేశారు. మాహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు.

BYTE: SEETHAKKA

ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా మునిపల్లిలో 70 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఆసిఫాబాద్ జిల్లాలో పనుల జాతర కింద 336 పంచాయతీల్లో 950 పనులు చేపట్టారు. ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ 226 పనులను ప్రారంభించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

PTC

Add పనుల జాతర:

కరీంనగర్ జిల్లాలో సీతారాంపూర్ లో 5 కోట్ల రూపాయల ఖర్చుతో కొత్తగా నిర్మించినBT రోడ్డును రాష్ట్ర రవాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ రోడ్డు సీతారాంపూర్ వయా పీచుపల్లి పర్లపెల్లి ని కలుపుతుంది. సుందరగిరి ఎస్సీ కాలనీలో 10 లక్షల రూపాయల తో సీసీ రోడ్లు , డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో పనుల జాతర కింద 46 పనులు ప్రారంభించినట్లు చెప్పారు.

---PTC కరీంనగర్

MANCHERIAL-BACKWATERS:

కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్స్ వల్ల మంచిర్యాల జిల్లా బాబరు చెలుక గ్రామంలో రైతులు పంటలు నష్టపోతున్నారని కార్మిక గనుల శాఖ మంత్రి వివేక వెంకటస్వామి అన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయన ఈరోజు పర్యటించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన తర్వాతనే రైతులకు ఈ కష్టం వచ్చిందని, ఇటీవల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

PTC

HELI TOURISM:

రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి హెలీ టూరిజం ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్నట్లు ఆ శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు తెలిపారు

PTC